క్లుప్తంగా

పత్తిసాగుపై రైతులకు అవగాహన



మరికల్: మండలంలోని కన్మనూర్‌లో పత్తి సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. శుక్రవారం రైతు సాగుచేసిన పత్తి పంటను సోనమ్ కంపెనీ నిర్వాహకులు శ్రీకాంత్ పరిశీలన చేశారు. వర్షాలు కురుస్తున్న సమయంలో పత్తి పంటలో వచ్చే మార్పులను ఎలా తట్టుకోవాలనే అంశాలపై రైతులకు వివరించారు. మారుతున్న కాలం ప్రకారం అతివృష్టి, అనావృష్టిని తట్టుకొని రైతులకు అధిక దిగుబడులు ఇచ్చే సోనమ్ ప్రెస్టేజీ రకం విత్తనాల వంటి మేలు రకం విత్తనాలు సాగుచేస్తే రైతులు లాభాలు ఆర్జించే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో వెంకటేష్, ఆంజనేయులు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడి ఎన్నిక



కృష్ణా: మండలంలోని ముడుమాల్ గ్రామానికి చెందిన నర్సింహులును మండల ముదిరాజ్ యువజన సంఘం అధ్యక్షుడిగా ఎనికై నట్లు శుక్రవారం ముదిరాజ్ సంఘం నాయకులు తెలిపారు. ఈ మేరకు.. నూతన అధ్యక్షుడు విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని ముదిరాజ్‌లను అన్నిరకాలుగా అండగా ఉంటూ వారి అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అనంతరం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చేతుల మీదుగా నియామక ధ్రువప్రతాన్ని అందించి ఆయనను సన్మానించారు. ముదిరాజ్ సంఘం నాయకులు తిమ్మప్ప, శంకర్, వెంకటేష్ పాల్గొన్నారు.

బీసీ సంఘం జిల్లా కార్యదర్శికి సన్మానం

మండలంలోని ముడుమాల్ గ్రామానికి చెందిన వాకిటి భీమశంకర్‌ను జిల్లా బీసీ సంఘం కార్యదర్శిగా నియామకం కావడంతో శుక్రవారం మండల బీసీ సంఘం నాయకులు, గ్రామస్తులు ఆయనను సన్మానించారు. మ్యాకలి భీమ, హోటల్ అంజప్ప, నాయకులు వెంకటేష్, మహాదేవప్ప, మహేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

ఎస్సీ వర్గీకరణ చేయాలి

నారాయణపేట: ఎస్సీ వర్గీకరణ చేయాలని సీఎం రేవంత్‌కు జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కల్యాణ్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు గుడిసె వెంకటయ్య మాదిగ డిమాండ్‌చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ కళాభవన్‌లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు.. ఆగస్టు 1న సుప్రీం కోర్టు వర్గీకరణ రాష్ట్రాలు చేసుకోవచ్చని తీర్పు ఇచ్చిన కమిటీల పేరిట కాలయాపన చేస్తూ మాదిగలను వంచిస్తున్నారన్నారు. మాదిగలను డీఎస్సీ ఫలితాలలో విస్మరించినందుకు నిరసనగా అక్టోబర్ 9న జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో మాదిగల నల్ల జెండాల ప్రదర్శన చేసి నిరసన తెలుపుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆయాసంఘాల నాయకులు అశోక్, దినేష్, సంజీవ్, పరశురాము, ఆనంద్, సునీల్, హన్మంతు రావు, వెంకటప్ప పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి



ఊట్కూరు: మండలంలోని సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ రవికి వినతిపత్రం అందించారు. ఈ మేరకు.. జిల్లా కార్యదర్శి వెంకట్రామణారెడ్డి మాట్లాడుతూ.. ఊట్కూరు నుంచి తిప్రాసిపల్లి వరకు బీటీరోడ్డు గుంతలమయంగా మారిందని, వెంటనే మరమ్మతు చేపట్టాలన్నారు. నారాయణపేట నుంచి మక్తల్ వరకు నాలుగు లైన్ల రోడ్డుకు నిధులు మంజూరుచేసి పనులను ప్రారంభించాలని కోరారు. నిడుగుర్తిలో ఎస్సీ కాలనీ, కుర్వవీధి తదితర వీధుల్లో తాగునీరు, పారిశుద్ధ సమస్యలు పరిష్కరించాలని కోరారు. సీఐటీయూ మండల కార్యదర్శి నారాయణ, శంకర్, అంజప్ప, నర్సింహ, రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా మలుపు

మాగనూర్: మండలంలోని వర్కూర్ నుంచి నేరడగం గ్రామానికి బీటీరోడుపై పలుచోట్ల మలుపు ప్రమాదకరంగా ఉన్నాయి. దీంతో ఈ రోడ్లపై ప్రయాణికులు వెళ్లేందుకు జంకుతున్నారు. ఈ మార్గంలో గతంలో అనేక ప్రమాదాలు సంబవించిన అధికారులు మాత్రం స్పందించడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మలుపు వద్ద సూచిక బోర్డును ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



గాయత్రీదేవిగా అమ్మవారు



శక్తిపీఠంలో గాయత్రీదేవి అలంకరణలో..



నారాయణపేట మండలం బ్రాహ్మణ్‌వాడిలో పూజలో పాల్గొన్న భక్తులు

సాక్షి, నెట్‌వర్క్: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండోరోజు అమ్మవారు గాయత్రీదేవిగా శుక్రవారం భక్తులకు దర్శనమిచ్చారు. నారాయణపేట పట్టణంలోని శక్తిపీఠంతోపాటు మహంకాళి, చౌడేశ్వరి, అంబాభవాని, నగరేశ్వరాలయాల్లో ప్రత్యేక అలంకరణ చేసి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అదేవిధంగా మండలంలోని లోకాయపల్లి లక్ష్మమ్మ ఆలయంలో, కోటకొండలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కన్యకాపరమేశ్వరి ఆలయంలో పూజలు కొనసాగాయి. ఆయా కార్యక్రమాల్లో నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

● మరికల్ మండలంలోని ఆంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం మహిళలు కుంకుమార్చన ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు.. గాయత్రిదేవిగా అమ్మవారిని అలంకరించి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అలాగే మల్లికార్జునస్వామి ఆలయంలో ఆయా గ్రామస్తులు అమ్మవారికి పూజలు చేసి అన్నదానం నిర్వహించారు.

● దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మక్తల్ పట్టణంలోని మండపాల్లో వెలసిన అమ్మవారు శుక్రవారం రెండోరోజు వాసవి మాతాగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ మేరకు.. అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

● నర్వలోని అమ్మవారు బాలత్రిపుర సుందరిగా శుక్రవారం భక్తులకు దర్శనమిచ్చారు. ఈమేరకు.. భక్తులు అమ్మవారికి రెండోరోజు ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. సాయంత్రం మండపాల వద్ద మహిళలు, యువతులు కోలాట, భజనలు చేపట్టారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



మరికల్‌లో కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

● ఊట్కూరుమండలం బిజ్వార్‌లోని శుక్రవారం అంబత్రయ క్షేత్రంలో అమ్మవారు బ్రహ్మచారిణి దేవతగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ మేరకు.. అమ్మవారికి లక్ష బిల్వార్చన తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో ఆదిత్య పరాశ్రీ స్వామి, రాజు, మూర్తి, రమేష్‌గౌడ్ వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

● దామరగిద్దలోని ఆయా గ్రామాల్లో మండపాల్లో ప్రతిష్ఠించిన అమ్మవారు లక్ష్మిమాత అవతారంలో అమ్మవారు భక్తులు దర్శనిమిచ్చారు. ఈ మేరకు.. భక్తి శ్రద్ధలతో బతుకమ్మ, ఆటపాటలతో కొలిచారు. మహిళలు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



మక్తల్‌లో వాసవీ మాతగా అమ్మవారు



మరికల్‌లో పూజలుచేస్తున్న గ్రామస్తులు



నర్వలో బాలాత్రిపుర సుందరిగా అమ్మవారు



దామరగిద్దలో లక్ష్మిమాత అవతారంలో ..

స్థలం కేటాయించాలని వినతి

నారాయణపేట: జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రశాంత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను కలిసి కాంగ్రెస్ జిల్లా , మండలాల ప్రధాన కార్యాలయాల నిర్మాణానికి స్థలం కేటాయించాలని పోలీస్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్ రెడ్డి చేతుల మీదుగా వినతిపత్రాన్ని అందజేశారు. ఇందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం స్థలం కేటాయించేందుకు చర్యలు చేపడతామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు ప్రశాంత్ కుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందిస్తున్న గురునాథ్‌రెడ్డి

సమతకు అభినందన

జిల్లా ఈవెంట్ మేనేజర్ సమతను కలెక్టర్ సిక్తా పట్నాయక్ అభినందించారు. మహిళా శక్తిలో భాగంగా జిల్లాలో ఈవెంట్ మేనేజ్‌మెంట్ కింద ఎంపికైన ఊట్కూరుకు చెందిన యువతి సమత పది రోజులపాటు హైదరాబాద్‌లో శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకుంది. ఊట్కూర్ ఏపీఎం నిర్మల సమతను తీసుకుని కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్‌ను శుక్రవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు.. కలెక్టర్ శిక్షణపై సమతను అడిగి తెలుసుకున్నారు. పదిరోజుల శిక్షణను పూర్తిచేసుకుని రావడంపై కలెక్టర్ అభినందిస్తూ సర్టిఫికెట్ అందజేశారు.

చెన్నప్పకు అభినందన

డీఎస్సీ ఫలితాలలో ర్యాంక్ సాధించి ఉద్యోగం పొందబోతున్న దామరగిద్ద మండలం సజనాపురం గ్రామానికి చెందిన చెన్నప్పను శుక్రవారం సీవీఆర్ భవన్‌లో ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి అభినందించారు.

ముమ్మరంగా బీజేపీ సభ్యత్వ నమోదు

నర్వ: కేంద్రంలో ప్రధాని మోదీ చేపడుతున్న వివిధ సంక్షేమ పథకాలకు ఆకర్శితులై ప్రజలు స్వచ్ఛందంగా బీజేపీ పార్టీ సభ్యత్వాన్ని స్వీకరిస్తున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బూత్‌లలో నిర్వహించిన సభ్యత్వ నమోదులో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. నర్వలో ఒక్క వెయ్యికి పైగా సభ్యత్వ నమోదు చేపట్టామన్నారు. మండలంలో ముమ్మరంగా సభ్యత్వ నమోదు జరగనుందన్నారు. నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా సభ్యత్వ నమోదు చేపట్టనున్నామన్నారు. కార్యక్రమంలో హోటల్ హన్మంత్‌రెడ్డి, రవికుమార్‌రెడ్డి, డీజే.రవి తదితరులు పాల్గొన్నారు.



సభ్యత్వ నమోదులో పాల్గొన్న బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి

పెయింటర్ సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాసులు

ధన్వాడ: మండల పెయింటర్ సంఘం అధ్యక్షుడిగా మాకం శ్రీనివాసులు ఎంపికై య్యారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్నికలో ఉపాధ్యక్షుడిగా ఇసాక్ అల్లి, జనరల్ సెక్రటరీగా బాలు, జాయింట్ సెక్రటరీగా బాబా, కార్యదర్శిగా తాజుద్దిన్, సలహాదరులుగా అశోక్ ఎంపికై నట్లు శ్రీనివాసులు తెలిపారు.

‘ఉపాధి’ పనులపై సామాజిక తనిఖీ

మాగనూర్: గ్రామాల్లో వలసలను నివారించి కూలీలకు స్థానికంగానే పనులు కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉపాధిహామీ పథకాన్ని అమలు చేస్తుందని ఎస్ఆర్పీ మహేష్ అన్నారు. ఈ పథకంలో జాబ్ కార్డు కలిగి ఉన్న ప్రతి వ్యక్తికి ఏడాదిలో వందరోజుల పాటు పని కల్పిస్తారని తెలిపారు. ఈ పథకంలో చేపట్టే పనులు, కూలీలకు చేసే చెల్లింపులు పారదర్శకంగా ఉండేలా ప్రభుత్వం ఉపాధి పనులపై ప్రతి ఏడాది సామాజిక తనిఖీ నిర్వహిస్తుందన్నారు. అందులో భాగంగా శనివారం మండలంలోని వర్కూర్, కొత్తపల్లి, వడ్వాట్, ఓబ్లాపూర్, మందిపల్లి, ఉజ్జెల్లి, బైరంపల్లి గ్రామాల్లో జరిగిన పనులను పరిశీలించారు. కూలీలు చేసిన పనులకు కూలి డబ్బులు చెల్లించారా? లేదా అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డీఆర్పీలు బలరాజు, ఇన్‌చార్జి ఏపీఓ హర్షవర్ధన్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



తనిఖీలు చేస్తున్న సామాజిక తనిఖీ బృందం

చెరువుల్లో చేపపిల్లల విడుదల



ఊట్కూరు: మండలంలోని చిన్నపొర్ల, పెద్ద పొర్ల చెరువుల్లో శుక్రవారం మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు కాంత్‌కుమార్ ఆధ్వర్యంలో చేపపిల్లలను విడుదల చేశారు. ఈ మేరకు.. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మత్స్యకార్మికుల సంక్షేమానికి కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కురుమూర్తి, ఆంజనేయులు, భాస్కర్, బాల్‌రాజు, జగదీష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రను విజయవంతం చేయాలి



కోస్గి: హకీంపేట, పోలేపల్లితోపాటు పలు గ్రామాల పరిధిలో ప్రభుత్వం చేపట్టిన ఫార్మాసిటిని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి చేపట్టిన పాదయాత్రను విజయవంతం చేయాలని మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్యాసం రామకృష్ణ సూచించారు. ఈమేరకు.. ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 9న పోలేపల్లి ఎల్లమ్మ ఆలయం నుంచి పాదయాత్ర ప్రారంభమై కోడంగల్ వెంకటేశ్వరస్వామి ఆలయం వరకు కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వెంకట్‌నర్సింహులు, సాయప్ప, నర్సింహ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గ్రంథాలయ చైర్మన్‌కు సన్మానం

ఊట్కూరు: గ్రంథాలయ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన వార్ల విజయ్‌కుమార్‌కు శుక్రవారం మండల కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. నారాయణపేటలో జరిగిన ఓ సమావేశానికి మండలం నుంచి కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి సన్మానించి వినతిపత్రం అందించారు. మాజీ జెడ్పీటీసీ సూర్యప్రకాశ్‌రెడ్డి, ఎల్కోటి నారాయణరెడ్డి, నాయకులు మోహన్ రెడ్డి, భీమకవిరెడ్డి పాల్గొన్నారు.



అధికారులు అందుబాటులో ఉండాలి

ధన్వాడ: అధికారులు నిత్యం తమకు కేటాయించిన గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మండలస్థాయి అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ మేరకు.. గ్రామస్తులతో వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా చర్లపల్లి, హన్మన్‌పల్లి గ్రామానికి బీటీరోడ్డు దెబ్బతిని ఇబ్బందిగా మారిందని తెలియజేశారు. వాటిని తక్షణమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. గోటూర్ నుంచి రాజాముర్‌కు వెళ్లేందుకు దారిలేక ఇబ్బందిగా మారిందని అక్కడ ఉన్న వాగుపై వంతెన ఏర్పాటుచేయాలని, అలాగే గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ వ్యవస్థ ఏర్పాటుచేయాలని గ్రామస్తులు ఎమ్మెల్యేకు విన్నవించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. అధికారులు ముఖాముఖిగా సమస్యను తెలుసుకుని పరిష్కరించుకునేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అధికారులు గ్రామస్తుల సమస్యలను అందుబాటులో ఉండి వాటిని పరిష్కరించేలా చూడాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సింధుజా, ఎంపీడీఓ సాయి ప్రకాష్, సింగిల్ విండో చైర్మన్ వెంకట్రామ్‌రెడ్డి తదితరలు పాల్గొన్నారు.



గ్రామస్తుల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం

ప్రపంచ వన్యప్రాణి సంరక్షణ దినోత్సవం పురస్కరించుకొని ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో అడవులు వన్యప్రాణుల సంరక్షణ వాటి అవశ్యకతపై శుక్రవారం అవగాహన ర్యాలీని ఎమ్మెల్యే పర్ణికారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ అబ్దుల్ ముజీబ్, డిప్యూటీ రేంజర్ అధికారి పద్మారావు, సిబ్బంది శివకుమార్ పాల్గొన్నారు.

పన్నుల వసూళ్లను వేగవంతం చేయండి

మద్దూర్: గ్రామాల్లో పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టిసారించి వసూళ్లను వేగవంతం చేయాలని డీపీఓ కృష్ణ సూచించారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, ఇతర ప్రభుత్వ పథకాల అమలు తీరును నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. గ్రామాల వారిగా పన్ను వసూళ్ల లక్ష్యం, సాధించిన ప్రగతి తదితర అంశాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నర్సింహారెడ్డి, ఎంపీఓ రామన్న, గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీపీఓ కృష్ణ

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

మాగనూర్: విధులో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎంపీడీఓ రహ్మతుద్దీన్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కొల్పూర్, మందిపల్లి తదితర గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రం తనిఖీచేసి రికార్డులను పరిశీలించారు. పిల్లలకు నాణ్యమైన భోజనం పెట్టాలని, అంగన్‌వాడీ చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అనంతరం గ్రామంలోని నర్సరీ, పల్లె దవాఖానను తనిఖీ చేశారు. గ్రామంలో పారిశుద్ధ్య సమస్యలు రాకుండా పంచాయతీ సిబ్బంది పనిచేసేలా పంచాయతీ కార్యదర్శి చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు హరివర్ధన్, కురుమూర్తి, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ రహ్మతుద్దీన్

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

మక్తల్: మండలంలోని ముస్లాయిపల్లిలో శుక్రవారం అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎంపీడీఓ రమేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ మేరకు.. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే సరుకులను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎపీఓ శ్రీనివాసులు, వెంకటష్, అంగన్‌వాడీ టీచర్ సురేఖ,ఆకాస్, పూర్ణచంద్రరెడ్డి, సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న కుటుంబ డిజిటల్ సర్వే

ఊట్కూరు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డిజిటల్ కుటుంబ సర్వే మండలంలోని కొత్తపల్లిలో రెండు రోజులుగా కొనసాగుతుంది. శుక్రవారం ఐదు బృందాలు ఇంటింటికి తిరిగి కుటుంబ సర్వే చేపట్టారు. ఇతర గ్రామాల్లో ఉన్నవారు సైతం గ్రామానికి వచ్చి కుటుంబ వివరాలను రాయించారు. స్పెషల్ డిప్యూటీ విశాలాక్ష్మి గ్రామంలో తిరుగుతూ సర్వేను పరిశీలించారు. సర్వేను పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు సూచించారు. ఎంపీడీఓ ధనుంజయగౌడ్, ఎఫ్‌డీఓ ఎల్‌రాజు, కార్యదర్శులు శివకుమార్, మధురిక, శ్రీకాంత్, రవి, అంగన్‌వాడీ కార్యకర్త ఇందిర తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డు పరిశీలన

మరికల్: మండలంలోని ఇబ్రహీంపట్నంలో శుక్రవారం డంపింగ్ యార్డును శిక్షణ కలెక్టర్ గరిమానరుల పరిశీలించారు. ఈ మేరకు.. గ్రామస్తులు అక్కడికి చేరుకుని తమ గ్రామశివారులో డంపింగ్ యార్డు ఉండటం వల్ల దుర్వాసనతో అనేక ప్రమాదకరమైన వ్యాధుల బారిన పడుతున్నారని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన తమగోడు పట్టించుకోవడం లేదని వాపోయారు. ఆమె ఈ విషయంపై తహసీల్దార్‌తో మాట్లాడి డంపింగ్‌యార్డును తొలగించేలా చర్యలు తీసుకుంటామని వారికి హామీచ్చారు. అలాగే తీలేర్ పల్లె దవాఖానను పరిశీలించారు. అనంతరం గ్రామంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కొండన్న, ఎంపీఓ పావని, సత్యానారాయణ, జనార్దన్‌గౌడ్, శ్రీనివాసులు, రాములు పాల్గొన్నారు.



డంపింగ్‌యార్డును పరిశీలిస్తున్న శిక్షణ కలెక్టర్

రోడ్డు మరమ్మతు చేపట్టాలని వినతి

నారాయణపేట: రోడ్డు మరమ్మతు చేపట్టాలని కోరుతూ శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో ఆర్టీఓ కార్యాలయ అధికారి బాలరాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు.. జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు గోపాల్, బాల్‌రాం మాట్లాడుతూ.. నారాయణపేట- మక్తల్ రోడ్డు గుంతల మయంగా మారిందన్నారు. నారాయణపేట, మక్తల్ రోడ్డు నిర్మించిన కొద్ది కాలంలోనే మళ్లీ మరమ్మతుకు రావడం, కాంట్రాక్టర్ నాణ్యత పనుల వలననే విమర్శించారు. కోట్ల రూపాయలు పెట్టి నాణ్యతలేని రోడ్డు వేసిన సదరు కాంట్రాక్టర్‌పై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. అప్పక్‌పల్లి- కోటకొండ రోడ్డు పనులు పూర్తిగా ఆగిపోయాయని వెంటనే ప్రారంభించాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో నాయకులు బొమ్మన్‌పాడ్ బాల్‌రాం, కె. కాశప్ప, ప్రకాష్, చుక్కగోవిందు, టి.రవి, మల్లేష్, శంకర్, నర్సింహ ఉన్నారు.



అధికారి బాలరాజుకు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యం



అవగాహన కల్పిస్తున్న ఎస్ఈ వెంకటరమణ

ఆత్మకూర్: మిషన్ భగీరథ పథకం ద్వారా గ్రామాల్లో స్వచ్ఛమైన తాగునీటిని అందించడమే లక్ష్యంగా పంచాయతీ కార్మికులు ముందుకెళ్లాలని మిషన్ భగీరథ ఎస్ఈ వెంకటరమణ, ఈఈ మేఘారెడ్డి, ప్రత్యేకాధికారి సుబ్బారెడ్డి, డీఈ రామసుబ్బారావు, ఏఈ రుక్మేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో అమరచింత, ఆత్మకూర్ మండలాల పరిధిలోని కార్మికులకు నీటి సరఫరాపై మూడో రోజు అవగాహన కల్పించారు. మిషన్ భగీరథ ద్వార సరఫరా చేస్తున్న నీరు పరిశుభ్రమైందని, దుకాణాల్లో కొని తాగుతున్న ఫిల్టర్‌వాటర్‌లో పోషకాలు ఉండవన్నారు. కార్బన్, సల్ఫర్, ఐరన్ తొలగించి ఆర్వో ప్లాంట్ల ద్వారా అమ్మే నీటితో దాహం తీరుతుంది తప్పా పోషకాలు అందవని తెలిపారు. ఎపీఓ శ్రీరాంరెడ్డి, మల్టీపర్పస్ కార్మికులు, సిబ్బంది ఉన్నారు.